క్లుప్తంగా

శింగరకొండ దర్శిని

అద్దంకి: క్రోధి నామ సంవత్సరం, ఉత్తరాయణం ఫాల్గుణ మాసం ఉత్తరాభాద్ర నక్షత్రం అమావాస్య తిధి సందర్భంగా ఆదివారం ప్రత్యేక పూజలు చేస్తారని దేవస్థాన ఏసీ తిమ్మనాయుడు శనివారం తెలిపారు. ఈ సందర్భంగా ఉదయం బిందె తీర్థం. మధ్యాహ్నం 1.00 గంట నుంచి 1.30 గంట వరకు పంచ హారతుల పూజ నిర్వహిస్తారు. రాత్రి 7 గంటల నుంచి 7.45 గంటల వరకు జరిగే ప్రదోషకాలార్చన అనంతరం ఆలయం మూసివేస్తారు.

ప్రసన్నాంజనేయస్వామికి అరటిపండ్ల పూజ



అరటిపండ్ల పూజలో ప్రసన్నాంజనేయస్వామి

అద్దంకి రూరల్: ప్రముఖ పుణ్యక్షేత్రమైన శింగరకొండ ప్రసన్నాంజనేయస్వామి దేవస్థానంలో అమావాస్య సందర్భంగా శనివారం దశసహస్ర కదళీఫల (పదివేల అరటి పండ్ల) తో ప్రత్యేక పూజా నిర్వహించారు. దీనిలో భాగంగా ఉదయం సుప్రభాత సేవ, గోపూజ, బిందెతీర్థం , అనంతరం స్వామివారికి అభిషేక కార్యక్రమం అలంకరణ చేశారు. క్షేత్రప్రాధాన్యత గల శనివారం కావటంతో భక్తులు అధిక సంఖ్యలో భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. అపంతనం తీర్థ ప్రసాదాలు అందజేశారు.

పుట్టంరాజుకు ఉగాది పురస్కారం



పుట్టంరాజు శ్రీరామ చంద్రమూర్తి

అద్దంకి: సాహితీ వేత్తగా, పలు రచనలు, అనేక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తూ సమాజ సేవకునిగా, సాహితీవేత్తగా గుర్తింపు పొందిన మండలంలోని తిమ్మాయపాలెం గ్రామానికి చెందిన పుట్టంరాజు శ్రీరామచంద్రమూర్తికి ప్రభుత్వం ఉగాది పరస్కారాన్ని ప్రకటించింది. ఆయనకు ఆదివారం విజయవాడలోని తమ్మలపల్లి కళాక్షేత్రంలో సీఎం చంద్రబాబు నాయుడు పురస్కారాన్ని అంజేయనున్నారు. ఆయన్ను పట్టణానికి చెందిన సాహితీవేత్తలు, అభిమానులు, బంధువులు అభినందించారు.

సీజనల్ వ్యాధులతో జాగ్రత్త

చీరాల టౌన్: గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలు సీజనల్ వ్యాదులకు గురికాకుండా వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండి గ్రామాల్లో సీజనల్ వ్యాధులు పీహెచ్‌సీ వైద్యులు శ్రీదేవి సూచించారు. శనివారం మండలంలోని ఈపూరుపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పీహెచ్‌సీ వైద్య సిబ్బందితో సమాతూ పీహెచ్‌సీ పరిధిలోని 14 సబ్ సెంటర్లలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా వైద్య సిబ్బంది ప్రజలను అప్రమత్తం చేయాలన్నారు. చిన్నపిల్లలు, వృద్ధులు అనారోగ్యాలకు గురకాకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవలని కోరారు. జ్వరం, జలుబు రాకుండా ప్రజలకు ఆరోగ్య నియమాలపై అవగాహన కల్పించాలని సూచించారు. పీహెచ్‌సీ వైద్య సిబ్బంది, ఆరోగ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

మున్సిపల్ కౌన్సిలర్‌కు కరణం పరామర్శ



మాట్లాడుతున్న కరణం బలరామకృష్ణమూర్తి

చీరాల: చీరాల మున్సిపాలిటీలో వైఎస్సార్ సీపీకి చెందిన 12వ వార్డు కౌన్సిలర్ మామిడాల రాములు ఇటీవల గుండెకు శస్త్ర చికిత్స చేయించుకోగా శనివారం ఆయన్ను మాజీ ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. మున్సిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు, కౌన్సిలర్లు, కో–ఆప్షన్ సభ్యులు, నాయకులు పాల్గొన్నారు.

వైభవంగా లీలాకల్యాణ మహోత్సవం



లీలాకళ్యాణ మహోత్సవ దృశ్యం

వేటపాలెం: నాయినపల్లిలో వేంచేసియున్న పార్వతీ సమేత భోగలింగేశ్వర స్వామి దేవస్థానంలో ప్రాంగణలో శివ పార్వతులకు లీలా కల్యాణ మహోత్సవం శుక్రవారం రాత్రి వైభవంగా నిర్వహించారు. ముందుగా ఆలయంలో స్వామి వారికి అభిషేకాలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. గుర్రం రంగనాయకులు, రంగమణి దంపతులు పీఠంపై కూర్చొని స్వామి వారికి కళ్యాణ కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ ప్రదాన అర్చకులు కారం చేటి చంద్రశేఖర్, శశిధర్‌లు కళ్యాణ కార్యణ కార్యక్రమాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు.

అన్నదాతకు అండదండా!

- చీరాల మండలంలో ఆకు కూరలు, కూరగాయల సాగులో ముందంజ
- గ్రామాల్లో ఆశాజనకంగా పూల సాగు



బోయినవారిపాలెంలో ఆశాజనకంగా సాగుతున్న పచ్చిమిర్చి

చీరాల టౌన్: చిన్న, సన్నకార రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఆకు కూరలు, పూల మొక్కల సాగు ఆదుకుంటున్నాయి. మండలంలోని పలు గ్రామాల్లోని ఇసుక నేలలు ఉన్న సన్నకారు రైతులు పూల తోటలు, ఆకుకూరలు సాగుచేస్తూ కుటుంబానికి తోడ్పాటు అందిస్తున్నారు. చీరాల రూరల్ మండలంలోని ఇసుక భూములు ఉన్న ఈపూరుపాలెంలోని బోయినవారిపాలెం, సావరపాలెం, బుర్లవారిపాలెం, కావూరివారిపాలెం, పాత చీరాల, చీరాలనగర్ గ్రామపంచాయతీల్లో ఉన్న చిన్నకారు రైతులు ఆకుకూరలు, కూరగాయలు, పూలతోటలను పెంపకం చేస్తున్నారు. తమకున్న కొద్దిపాటి ఇసుక నేలలో ఆకుకూరలు, పూలమొక్కలు, పూల దండలలో ఉపయోగించే లైనాకు పంటలను సాగుచేస్తున్నారు. ఆకు కూరలు, పూలమొక్కలు, బెండ, కాకర, పచ్చిమిర్చి, వంకాయలు, టమోటా, దొండకాయలను సాగు చేస్తూ చక్కగా రాణిస్తున్నారు. మండలంలోని బుర్లవారిపాలెం, పాత చీరాల, కొత్తపాలెం గ్రామ పంచాయితీల్లో ఆకుకూరలు, గులాబీలు, మల్లెతోట, వంకాయలు, దొండకాయలు, కాకర, కనకాంబరాలు, నాటు, హైబ్రీడ్ గులాబీ వంటి పూల తోటలను సాగుచేస్తుంటారు. వీటితోపాటు తోటకూర, పెరుగు తోటకూర, మెంతికూర, పూలదండలలో ఉపయోగించే లైనాకు పంటలను విద్యుత్ మోటార్ల సహాయంతో పండిస్తూ కుటుంబ పోషణకు తోడ్పాటు అందిస్తున్నారు. వీటిసాగుకు కేవలం మూడున్నర నెలలు మాత్రమే పడుతుండటంతో ఈపంటలను సాగుచేసేందుకు ఈ గ్రామాల్లోని చిన్నకారు రైతులు ఆసక్తి చూపుతున్నారు. ఈ ఆకుకూరలు, కూరగాయల మొక్కల సాగుకు అవసరమైన విత్తనాలను వెదుళ్ళపల్లి నుంచి తీసుకువచ్చి రెండు పూటలా విద్యుత్ మోటారు సహాయంతో నీళ్ళను అందించి పంటలను పండిస్తున్నారు. కావూరివారిపాలెంలో పండించిన పూలు, లైనాకును గుంటూరు, విజయవాడ, హైదరాబాద్ వంటి నగరాలకు ఎగుమతి చేస్తున్నారు. ఈ గ్రామాల్లో పండించిన కూరగాయలను చీరాల కూరగాయల మార్కెట్‌తో పాటు ఈపూరుపాలెం, దేవాంగపురి, వేటపాలెం మార్కెట్లకు రైతులు తరలించి అమ్మకాలు చేస్తున్నారు.



బుర్లవారిపాలెంలో సాగవుతున్న ఆకుకూరలు



వంగ సాగు ఆశాజనకంగా..

రేషన్ కార్డుల ఈకేవైసీ గడువు పెంపు

కారంచేడు: ప్రభుత్వ నిబంధనలు, బాపట్ల జాయింట్ కలెక్టర్ ఆదేశాల మేరకు మార్చి 31వ తేదీలోగా పూర్తి కావాల్సిన రేషన్ కార్డుల ఈకేవైసీ గడువును ఏప్రిల్ నెలాఖరుకు పొడిగించారని తహసీల్దార్ జి. నాగరాజు అన్నారు. శనివారం మండల రెవెన్యూ కార్యాలయంలో స్థానిక విలేకర్లతో మాట్లాడారు. మండలంలోని 14 గ్రామాల పరిధిలో సుమారు 2200 రేషన్ కార్డుదారులకు ఈకేవైసీ చేయాల్సి ఉందన్నారు. తెల్ల రేషన్ కార్డులోని పేర్లు ఉన్న ప్రతి ఒక్కరికీ ఈకేవైసీ చేయాల్సి ఉందని తెలిపారు. ప్రస్తుతం 5 సంవత్సరాల్లోపు పిల్లలకు బయోమెట్రిక్ సరిగ్గా లేని వారికి, గ్రామానికి చెందిన వారై ఉంచి, వేరు వేరు గ్రామాల్లో, ప్రాంతాల్లో నివాస ఉండే వారి కేవైసీలు మాత్రమే పెండింగ్ ఉన్నాయని తెలిపారు. ప్రభుత్వం ఏప్రిల్ నెలాఖరు వరకు గడువు పొడిగించినందున బయోమెట్రిక్ సరిగా లేనివారు, దూర ప్రాంతాల్లో ఉండే వారు, ఆధార్ కార్డుల్లో నమోదు కాని పిల్లలకు కూడా వెంటనే సరిచేయించుకొని ఈకేవైసీలు చేయించుకొనేలా గ్రామాల్లోని వీఆర్ఓలు, రేషన్ డీలర్లు వారిని అప్రమత్తం చేసి అవగాహన కల్పించాలని కోరారు. రెవెన్యూ సిబ్బందితో పాటు, రేషన్ డీలర్లు పాల్గొన్నారు.

20 అంశాలను ఆమోదించిన కౌన్సిల్



అజెండా చదువుతున్న అర్జునరావు

అద్దంకి: స్థానిక మునిసిపల్ కౌన్సిల్ హాల్‌లో శనివారం కౌన్సిల్ సమావేశాన్ని శనివారం చైర్‌పర్సన్ లక్కెనబోయిన ఎస్తేరమ్మ అధ్యక్షత నిర్వహించారు. ఈ సమావేశం కమిషనర్ రవీంద్ర ఆధ్వర్యంలో నిర్వహించారు. అజెండాలోని 20 అంశాలను సీనియర్ అసిస్టెంట్ అర్జునరావు చదివి వినిపించగా కౌన్సిల్ ఆమోదంతో అన్నిఅంశాలను ఆమోదిస్తున్నట్లు చైర్‌పర్సన్ ప్రకటించారు. దానిలో భాగంగా 15వ ఆర్థిక సంఘం నిధులతో వివిధ వార్డుల్లో ఈసీ రహదారులు, సీసీ డ్రైనులు, గ్రావెల్ రోడ్లు వేయడానికి కౌన్సిల్ ఆమోదం తెలిపింది. ముఖ్యంగా సాలిడ్ వాటర్ సప్‌లై సెక్షార్‌ను రద్దు పరచి సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్‌గా నమోదు చేసే తీర్మానాన్ని ఆమోదించారు. 5వ వార్డులోని కరిహనముంతరావు ఇంటి నుంచి సీసీ డ్రైన్, గ్రావెల్ రోడ్డు, తాగునీటి పథక మోటార్లు రిపేరు, 19వ వార్డులో సీసీ డ్రైన్, సీసీరోడ్, మసీదు ప్రాంతంతో సీసీ రోడ్డు, 8వ వార్డులో సీసీ డ్రైన్ నిర్మాణ తీర్మానాలను ఆమోదించారు. అదే విధంగా 9వ వార్డులోని పసమర్తిపాలెంలోని కమ్యునిటీ హాల్ రిపేర్లు, ఇంజినీరింగ్ విభాగంలో పనిచేసే 13 మంది సర్వీసును పొడిగించటం, 25 మంది పారిశుద్ధ్య కార్మికుల కాల పరిమితి పెంపు, కమిషనర్ ఔట్‌డోర్ విజిట్ కోసం ఒక వాహనం ఏర్పాటు, 1వ వార్డులోని ఆనకట్ట వద్ద జింగిల్ క్లియరెన్స్, పట్టణంలోని మేజర్, మీడియం కాలువల్లో పూడిక తీత పనులకు ఆమోదం తెలిపారు. భవానీ సెంటర్, కలవకూరు రోడ్డులోని రైస్ మిల్ వద్ద రోడ్డు మరమ్మతులు, నాలుగు, ఐదు నంబరు దుకాణ అద్దె ముగింపునకు కౌన్సిల్ ఆమోదం తెలిపింది. సమావేశంలో కౌన్సిలర్లు, మునిసిపల్ మేనేజర్ శ్రీదేవి, మునిసిల్ అధికారులు, పాల్గొన్నారు.

ఉద్యోగ విరమణ సాధారణం



వీఆర్వో కోటేశ్వరరావు దంపతులను సన్మానిస్తున్న తహసీల్దార్, రెవెన్యూ సిబ్బంది

జె.పంగులూరు: ఉద్యోగ విరమణ చేయడం ప్రస్తుత రోజుల్లో ఒక వరం వంటిదని పంగులూరు మండల తహసీల్దార్ పి. సింగారావు అన్నారు. మండలంలోని అలవలపాడు వీఆర్‌ఓ పాదిలి కోటేశ్వరరావు ఉద్యోగ విరమణ సందర్భంగా శనివారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో సన్మాన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా తహసీల్దార్ సింగారావు మాట్లాడుతూ రెవెన్యూ ఉద్యోగం ప్రస్తుతం కత్తిమీద సాములా మారిందని, ఈ ఉద్యోగం చేయాలంటే ప్రతి నిత్యం టెన్షన్ పడాల్సిందేనన్నారు. ఇలాంటి ఉద్యోగం చేస్తూ రిటైర్మెట్ అవటం ఎంతో అదృష్టం అన్నారు. ప్రతి ఉద్యోగి ఏదో ఒక సమయంలో ఉద్యోగ విరమణ చేయాల్సిందేనని, కోటేశ్వరరావు భావి జీవితం సంతోషంగా ఆర్యోవంతంగా గడపాలని కోరారు. ఈ సందర్భంగా కోటేశ్వరరావు దంపతులను తహసీల్దార్, రెవెన్యూ సిబ్బంది ఘనంగా సత్కరించారు. అంతకు ముందు వీఆర్వోలు రవి, బాబయ్య, చింపారావు, పరశురామి రెడ్డి, పీటర్, అలవలపాడు సెక్రటరీ లాం సునీత తదితరులు మాట్లాడారు.

విద్యార్థుల సంపూర్ణ ఎదుగుదలకు స్కౌట్స్ అండ్ గైడ్స్



స్కౌట్స్ అండ్ గైడ్స్ యూనిట్‌తో హెచ్‌ఎం, స్కౌట్స్ అండ్ గైడ్స్ మాస్టర్‌లు

చినగంజాం: పాఠశాల స్థాయిలోనే విద్యార్థుల సంపూర్ణ ఎదుగుదలకు స్కౌట్స్ అండ్ గైడ్స్ సరైన బాటలు వేస్తుందని పెదగంజాం జెడ్పీ ఉన్నత పాఠశాల హెచ్ఎం డి. నారాయణ రెడ్డి అన్నారు. పెదగంజాం జెడ్పీ ఉన్నత పాఠశాలలో నూతనంగా స్కౌట్స్ అండ్ గైడ్స్ యూనిట్‌ను శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్న వయస్సులోనే విద్యార్థుల్లో క్రమశిక్షణ, సేవా గుణం కలుగుతాయని, విద్యలో కూడా చక్కగా రాణించేందుకు ఉపయోగ పడుతుందన్నారు. బి. నాగేశ్వరరావు, ఏ. వీరాచారి, కె. నాగరాజు, గైడ్ కెప్టెన్ కె. సెల్వీమా గ్లోరి, స్కౌట్స్ మాస్టర్ యం. అనిల్ కుమార్, ఎస్ఎంసీ చైర్మన్ ఆసోది సుదర్శన్ రెడ్డి, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

గ్రూపు మహిళలకు రుణ ప్రణాళిక



మాట్లాడుతున్న ఏపీఎం జ్యోతి ప్రసాద్

జె.పంగులూరు: డ్వాక్రా గ్రూపు మహిళల జీవనోపాధుల సూక్ష్మ రుణ ప్రణాళిక పై 2025–26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి పంగులూరులోని స్త్రీ శక్తి భవనంలో శనివారం సమావేశం జరిగింది. ఏపీఎం జ్యోతిప్రసాద్ మాట్లాడుతూ డ్వాక్రా మహిళల జీవనోపాధులు సూక్ష్మ రుణ ప్రణాళికను తయారు చేసేందుకు ప్రభుత్వం ఒక యాప్‌ను ఇచ్చిందని తెలిపారు. ఈ యాప్ ద్వారా రాబోయే ఏడాది పాటు ఒక కుటుంబంలోని కుటుంబ సభ్యుల ఆదాయ, వ్యయ వివరాలను పొందుపరచాలన్నారు. ఇందుకు గాను ప్రతి ఐదు డ్వాక్రా గ్రూపులకు ఒక యానిమేటర్‌ను ఎంపిక చేశామని.. ఈ యానిమేటర్ ఏప్రిల్ 4వ తేదీ నుంచి సర్వే ప్రారంభించాలని కోరారు. ఈ సర్వే చేసే ముందు ముందుగా గ్రామైక్య సంఘం మీటింగ్ ఏర్పాటు చేసి తర్వాత సర్వే ప్రాంభించాలన్నారు. స్త్రీనిధి మేనేజర్ శ్రీనివాసరావు మాట్లాడుతూ మహిళలు జీవనోపాధులు పెంచుకునేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. సీసీలు సాల్మన్, చంద్రశేఖర్, సురేష్, వీవోఏలు పాల్గొన్నారు.

ఉగాది శుభాకాంక్షలు తెలిపిన 'కరణం'



కరణం బలరామకృష్ణమూర్తి, కరణం వెంకటేష్‌బాబు

చీరాల: విశ్వావసు నామ సంవత్సరాది సందర్భంగా చీరాల నియోజకవర్గ ప్రజలకు చీరాల మాజీ ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి, వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి కరణం వెంకటేష్‌బాబు ఓ ప్రకటనలో ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలకు శుభాలు కలగాలని, రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు.

రైలు ప్రమాదాల్లో ఇద్దరు మృతి

చీరాల రూరల్: రైలు ఢీకొని వ్యక్తి మృతి చెందిన సంఘటన శనివారం సాయంత్రం రైల్వే స్టేషన్ సమీపంలోని రైల్వే ఓవర్ బ్రిడ్జి వద్ద చోటు చేసుకుంది. స్థానికంగా నివాసముండే కొండేపి సుబ్బారావుగా గుర్తించినట్లు జీఆర్పీ ఎస్సై సీహెచ్ కొండయ్య చెప్పారు. మరో సంఘటనలో స్టూవర్టుపురం–బాపట్ల రైల్వేస్టేషన్ల మధ్య డౌన్ లైన్‌లో గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందినట్లు తెలిపారు.

టాలెంట్ టెస్ట్‌లో ప్రతిభ



టాలెంట్ టెస్ట్‌లో బహుమతులు సాధించిన విద్యార్థులతో ఉపాధ్యాయులు

జె.పంగులూరు: కోటపాడు మండల పరిషత్ ప్రాథమికొన్నత పాఠశాలలో శనివారం నిర్వహించిన మండల స్థాయి ప్రతిభా పోటీల్లో రేణింగవరం యూపీ స్కూల్ విద్యార్థులు ప్రథమ, ద్వితీయ బహుమతులు సాధించారు. కోటపాడు యూపీ స్కూల్లో శనివారం మండల స్థాయి టాలెంట్ టెస్టు పోటీలు జరిగాయి. మండలంలోని కోటపాడు యూపీ స్కూల్‌తో పాటు కొండమూరు, ముప్పవరం, కొండమంజులూరు, అవలవలపాడు, రేణింగవరం, చందలూరు, పంగులూరు, బూదవాడ పాఠశాలకు చెందిన విద్యార్థులు హాజరయ్యారు. మండల విద్యాశాఖ అధికారి జి. వీరాంజనేయులు ప్రారంభించారు. ప్రథమ, ద్వితీయ బహుమతులు రేణింగవరం యూపీ స్కూల్ విద్యార్థులు, కొండమంజులూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, బూదవాడ హైస్కూల్, కోటపాడు యూపీ స్కూల్ విద్యార్థులు ఆ తర్వాత బహుమతులు గెలుచుకున్నారు. కోటపాడు యూపీ స్కూల్ హెచ్ఎం వేణు, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సమీక్షలకే పరిమితం

- గంటకే ముగిసిన మండల సమావేశం



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీఓ

బల్లికురవ: గ్రామాల వారీగా వేసవిలో చేపట్టాల్సిన చర్యలు, అభివృద్ధి పనులపై 3 నెలలకొకసారి జరగాల్సిన మండల సమావేశం గంటన్నర ఆలస్యంగా ప్రారంభమై గంటకే ముగిసింది. శనివారం ఎంపీపీ బడుగు శ్రీలక్ష్మి అధ్యక్షతన బల్లికురవ మండలం సర్వసభ్య సమావేశం జరిగింది. ఎంపీడీఓ కుసుమ కుమారి మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి సర్పంచ్‌లు ఎంపీటీలు కృషి చేయాలన్నారు. గ్రామంలోని సమస్యలను సమావేశం దృష్టికి తెస్తే పరిష్కారానికి చర్యలు చేపడతామన్నారు. మంచి నీటి బోర్లను నిత్యం పర్యవేక్షించాలన్నారు. తహసీల్దార్ రవినాయక్ మాట్లాడుతూ గ్రామాల వారీగా రేషన్‌కార్డులోని కుటుంబ సభ్యులంతా ఈకేవైసీ చేయించుకోవాలన్నారు. వ్యవసాయాధికారి ఎస్ వీపీ కుమారి మాట్లాడుతూ కొమ్మినేనివారిపాలెం సొసైటీలో కందులు, శనగలు కొనుగోలు చేస్తారని పంట పండించిన రైతులు రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని కోరారు. సమావేశంలో ఈవోఆర్డీ దాసరి సుమతి, ఐసీడీఎస్ సీడీపీఓ బి. శుధ, పశువద్యాధికారి ఆర్‌పావని కమారి, ఎంఈఓ 2 కె. రమేష్ బాబు, ఆర్‌డబ్ల్యూఎస్, పంచాయతీ రాజ్, విద్యుత్ శాఖ ఏఈలు గిరినాయక్, మాధవ్, శ్రీనివాసరావు ప్రగతి నివేదికలు చదివి వినిపించారు.

ఓటర్లను నమోదు చేయండి

అద్దంకి రూరల్: ఓటర్ల నుంచి స్వీకరించిన అర్జీలను విచారించిన అనంతరం ఓటర్లను నమోదు చేయాలని ఈఆర్‌ఓ సీహెచ్ విజయజ్యోతి కుమారి అన్నారు. శనివారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో బీఎల్‌వోలతో సమావేశం నిర్వహించారు. మున్సిపల్ కమిషనర్ రవింద్ర, సిబ్బంది పాల్గొన్నారు.

బల్లికురవ: గ్రామాల వారీగా ఓటరు దరఖాస్తులపై వచ్చే అర్జీలను నిష్పక్షపాతంగా విచారణ పూర్తి చేయాలని తహసీల్దార్ రవినాయక్ కోరారు. శనివారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో 56 మంది బీఎల్‌వోలు, 5గురు సూపర్‌వైజర్లతో సమావేశం నిర్వహించారు.

ఘనంగా గ్రాడ్యుయేషన్ డే



నృత్యాలు ప్రదర్శిస్తున్న చిన్నారులు

చీరాల రూరల్: విద్యార్థులకు విలువలతో కూడిన విద్యనందిస్తూ వారిని భావి భారత పౌరులుగా క్రమశిక్షణతో తీర్చి దిద్దడమే సెయింట్ ఆన్స్ స్కూలు లక్ష్యమని స్కూలు ప్రిన్సిపాల్ సిస్టర్ జీనా జేవియర్ అన్నారు. శనివారం మరియమ్మపేటలోని సెయింట్ ఆన్స్ స్కూలు ఆవరణలో 2024–25 సంవత్సరానికి కిండర్ గార్డెన్ గ్రాడ్యుయేషన్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. విజయవాడ ప్రావిన్స్ సిస్టర్ యాన్సలిన్, సిస్టర్ థెరిస్సా, సిస్టర్ రజని, పూర్వవిద్యార్థి న్యాయవాది నీలి కస్తూరి మాట్లాడారు. 1985లో స్కూలు స్థాపించినవాటి నుంచి ఎందరినో తీర్చిదిద్దిన ఘనత సెయింట్ ఆన్స్ స్కూలుకే దక్కిందన్నారు. త్వరలోనే జూనియర్ కాలేజీ ప్రారంభిస్తున్నట్లు చెప్పారు. సాంస్కృతిక ప్రదర్శలు అలరించాయి. కరస్పాండెంట్ ఎల్లా ట్రిసా పాల్గొన్నారు.

నామ్ హైవేపై తనిఖీలు

అద్దంకి రూరల్: ఎస్పీ తుషార్‌డూడి ఆదేశాల మేరకు అద్దంకి –నార్కెట్‌పల్లి నామ్ రహదారి పరిసర ప్రాంతాల్లోని నిరుపయోగ భవనాలు, వెంచర్లు, నిర్మానుష్య ప్రాంతాల్లో తనిఖీలు చేశారు. సీఐ సుబ్బరాజు మాట్లాడుతూ బహిరంగ ప్రదేశాల్లో మద్యం తాగటం, అసాంఘిక చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడటానికి అవకాశం ఉన్న ప్రాంతాల్లో డ్రోన్ కెమెరాలతో నిఘా పెట్టనున్నట్లు తెలిపారు. అటువంటి వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. టోల్ ఫ్రీ నంబర్ 100 లేదా 112 నంబర్ కాల్ చేసి సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలిపారు.

పండ్లు, స్వీట్లు అందజేత

అద్దంకి రూరల్: రంజాన్ మాసం సందర్భంగా రోటరీక్లబ్ ఆఫ్ శిగరకొండ ఆధ్వర్యంలో శనివారం స్థానిక కళామందిర్ వద్దనున్న మసీదులో ఉపవాసం ఆచరించే ముస్లింలకు నాగులపాడు గ్రామానికి చెందిన జాగర్లమూడి వేణుబాబు సౌజన్యంతో స్వీట్లు, పండ్లు అందజేశారు. కార్యక్రమంలో రోటరీక్లబ్ అధ్యక్షుడు చప్పిడి వీరయ్య, కార్యదర్శి చుండూరి మురళీసుధాకరరావు, ట్రెజరర్ మలాది శ్రీనివాసరావు, ఏజీ షేక్ మహమ్మద్ రఫీ, అద్దంకి లెవీ ప్రసాద్, డాక్టర్ దేవపాలన, అంజాద్‌బాషా పాల్గొన్నారు.

రంజాన్ తోఫా అందజేత

చీరాల రూరల్: పట్టణంలోని పేరాల వెంగళరావు నగర్‌లో నివాసం ఉంటున్న 40 నిరుపేద ముస్లిం కుటుంబాలకు రంజాన్ తోఫా అందజేశారు. రంజాన్ పురస్కరించుకుని పద్మభాస్కర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చైర్మన్ ఘంటా అనిల్‌కుమార్ ఆధ్వర్యంలో శనివారం జరిగిన కార్యక్రమంలో అనిల్‌కుమార్ మాట్లాడారు. గత తొమ్మిది సంవత్సరాలుగా కుల, మతాలకు అతీతంగా స్వచ్ఛందంగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. రంజాన్ పండగను పురస్కరించుకుని ప్రతిఏటా క్రమం తప్పకుండా పవిత్రమైన రంజాన్ ఉపవాస దీక్షలు చేస్తున్న నిరుపేద ముస్లిం కుటుంబాలకు తనవంతు సాయంగా వారికి పండుగ సరుకులు తోఫా అందజేస్తున్నట్లు చెప్పారు.



ముస్లింలకు పండ్లు, స్వీట్లు అందజేస్తున్న రోటరీక్లబ్ సభ్యులు



రంజాన్ తోఫా అందిస్తున్న అనిల్‌కుమార్

కార్పొరేషన్ రుణాలు సద్వినియోగం చేసుకోవాలి

చినగంజాం: ప్రభుత్వం కార్పొరేషన్‌ల ద్వారా ఇచ్చే రుణాలను సద్వినియోగం చేసుకోవాలని బీసీ కార్పొరేషన్ ఈడీ ఎం. వెంకటేశ్వరరావు సూచించారు. శనివారం చినగంజాం మండలంలో కార్పొరేషన్ ద్వారా ప్రభుత్వం అందించే రుణాలకు దరఖాస్తులు చేసుకున్న లబ్ధిదారులను క్షేత్ర స్థాయిలో సందర్శించి విచారణ నిర్వహించారు. 135 దరఖాస్తులు ఆన్‌లైన్ ద్వారా అందాయన్నారు. ఎంపీడీఓ ఏ. శ్రీనివాసమూర్తి, కార్యాలయ పరిపాలనాధికారి సీహెచ్ పూర్ణచంద్రరావు, జూనియర్ అసిస్టెంట్ వడ్లమూడి వేణు పాల్గొన్నారు.

స్కానర్లు పోయాయంటూ ఫిర్యాదు

మార్టూరు: గ్రామ సచివాలయంలో వినియోగించే స్కానర్లు కనిపించకుండా పోయిన విషయమై శనివారం పోలీస్ స్టేషన్లో బాధితురాలు ఫిర్యాదు చేశారు. వివరాలు ఇలా ఉన్నాయి.. మండలంలోని వలపర్ల గ్రామ సచివాలయంలో వెల్ఫేర్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న కె. లలిత కుమారి శనివారం ఉదయం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో అధికారుల నుంచి ఎనిమిది స్కానర్లు తీసుకొని స్కూటీపై వలపర్ల బయలుదేరారు. జాతీయ రహదారిపై ఇసుక దర్శి, కోనంకి గ్రామాల మధ్య స్కానర్లను పరిశీలించిన లలిత కుమారి మూడు స్కానర్లు దారి మధ్యలో జారి పడిపోయినట్లు గుర్తించి తిరిగి వెనక్కి వచ్చి మార్టూరు మండల పరిషత్ కార్యాలయం వరకు వెళ్లి వెతికినా ప్రయోజనం లేకపోయింది. మార్టూరు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసి అనంతరం ఎంపీడీఓ కార్యాలయంలో విషయం తెలిపినట్లు లలిత కుమారి తెలిపారు.